తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-05- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 10 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



## ఆర్‌సీబీ విజయోత్సవంలో విషాదం

# 11 మంది మృతి

### చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట

- అభిమానుల తాకిడి.. పోలీసులు లాఠీఛార్జి
- గాయపడిన 50 మందికి ఆసుపత్రుల్లో చికిత్స
- కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేత
- ప్రముఖుల దిగ్భ్రాంతి, ప్రగాఢ సానుభూతి
- బెంగళూరు విమానాశ్రయంలో ఆర్సీబీకి ఘనస్వాగతం
- విధాన సౌధ వద్ద ఎర్రసముద్రం లాంటి దృశ్యం

8లో..



## తొక్కిసలాటపై ప్రధాని దిగ్భ్రాంతి

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్సీబీ ఈవెంట్‌లో 11మంది మృతి చెందడం విచారకరమని అన్నారు. ఇది హృదయవిదారక ఘటన అని, బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయని ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారం 'ఎక్స్'లో పేర్కొన్నారు.
గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని మోదీ బెంగళూరు తొక్కిసలాట మృతుల కుటుంబాలకు రూ. రెండు లక్షల పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ. 50 పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. గాయపడినవారికి వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను కోరారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారం

# మా బాధ్యత

### ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



- ఉద్యోగ సంఘాలతో మంత్రుల సబ్ కమిటీ సమావేశం
- త్రీమెన్ కమిటీ పలు దఫాలు సమావేశాలు నిర్వహణ
- బకాయిల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రభుత్వం
- ఆర్థిక భారాన్ని బేరీజు వేసి ముందుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు

మిగతా 2లో..



# కేటాయింపుల మేరకు రాష్ట్రానికి రాని యూరియా




- కేంద్రంపై ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్రం
- వానాకాలానికి తక్కువ కేటాయింపు – రాష్ట్రం అసంతృప్తి
- నెలవారీ సరఫరాలో తేడాలు – కోటా మించి రాలేదు యూరియా
- మంత్రుల లేఖలకు కేంద్రం నుంచి స్పందన లేకపోవడం
- దిగుమతి యూరియాపైనే ఎక్కువ ఆధారపడటం సమస్యకు కారణం
- జూన్ కోటాలో 67% దిగుమతి యూరియా
- ఆర్ఎఫ్‌సీఎల్ ఉత్పత్తి నిలిచిన ప్రభావం
- రాష్ట్రం కేటాయింపులు పెంచాలని నిరంతరం విజ్ఞప్తి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
యూరియా కోసం అన్నదాతలు దుకాణాల ముందు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి తప్పేలా లేదు. వానకాలం సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియాను సరఫరా చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వమే ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో రైతులు దిక్కులు చూసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరుగుతుండటంతో యూరియా కేటాయింపులు పెంచాలన్న రాష్ట్ర విజ్ఞప్తిని పట్టించుకోని కేంద్రం.. గత సీజన్‌లో మాదిరిగానే 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించింది.
ఈ మేరకు నెలవారీ సరఫరా ప్రణాళికను రాష్ట్రానికి పంపించింది. దాని ప్రకారం ఏప్రిల్ నుంచే కోటాను పంపించాలి. గత సంవత్సరం సీజన్ ప్రారంభానికి ముందే 5 లక్షల టన్నుల యూరియాను పంపింది. అదే తరహాలో ఈ ఏడాది కూడా సీజన్ ఆరంభానికి ముందే 5 ఎల్ఎంటీ యూరియాను నిల్వ ఉంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ చేసిన ప్రయత్నం ఫలించలేదు. జూన్ నాటికి రాష్ట్రానికి 5 ఎల్ఎంటీ యూరియా రావాల్సి ఉండగా,


మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇండ్లు...

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ

- పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

4లో..



## ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్

- ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహార కలకలం
- ఒక రోగి మృతి, 92 మంది అస్వస్థతకు గురి

3లో..




## ఇకపై అంగన్వాడీల్లో

# ఎగ్ బిర్యానీ..





- సీతక్క కీలక ప్రకటనలు – అంగన్వాడీలలో మార్పులు
- వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ – మెనూలో మార్పులు
- చిన్నారులకు రుచికరమైన పోషకాహారం అందజేస్తాం
- గర్భిణీలు, బాలింతల కోసం బెంచీల ఏర్పాటు
- 57 రకాల విద్యాసామగ్రి, ఆటవస్తువుల సరఫరా
- 'అమ్మమాట – అంగన్వాడీ బాట' కార్యక్రమం ద్వారా అడ్మిషన్లు పెంపు
- నాసిరకం సరుకులు సరఫరా చేస్తే బ్లాక్ లిస్టు చర్యలు
- కోడిగుడ్ల సరఫరాలో నాణ్యతపై పర్యవేక్షణ
- 'ఇందిరమ్మ అమృతం'లో భాగంగా 14–18 ఏళ్ల బాలికలకు నెలకు 30 చిక్కీలు

2లో..

## కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు ?

- రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్ నోటీసులు జారీ చేశారు
- కాళేశ్వరం పంప్ హౌజ్ ల పనులు చేసిన మెఘా కృష్ణా రెడ్డిని కమిషన్ ఎందుకు పిలవడం లేదు ?
- బీజేపీ కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి
- కాళేశ్వరానికి చిన్న పగుళ్లు ఏర్పడితేనే రంగంలోకి దిగిన ఎన్డీఎస్ఏ...
- ఎస్ఎల్బీసీ టన్నల్ కూలిపోతే ఎందుకు స్పందించడం లేదు ?
- కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులను నిరసిస్తూ మహా దీక్షలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
రాజకీయ దురుద్దేశంతోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ నోటీసులు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని స్పష్టం చేశారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ కాదు... అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని విమర్శించారు. కమిషన్ పై మాకు నమ్మకం ఉన్నది... కానీ కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి విశ్వాసము లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా జరిగింది. ప్రజలు, జాగృతి కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్న మహా ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రసంగించారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ...

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: హొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండిరగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటు[illegible] వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలు మార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు.

ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలు మార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై అంగన్వాడీల్లో ఎగ్ బిర్యానీ..








హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. ఇకపై అంగన్వాడీల్లో వారానికి ఒకటి, రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూలో మార్పులు చేయబోతన్నట్లు ప్రకటించారు. అలానే అంగన్వాడీల ద్వారా చిన్నారులకు అందిస్తున్న ఆహారపదార్థాలను మరింత రుచికరంగా మారుస్తామని తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివద్ధి సంస్థలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేథోమధన సదస్సులో సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలపై చర్చించడమే కాక కీలక ప్రకటనలు చేశారు. ఆ వివరాలు.. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. వారికి అంగన్వాడీల ద్వారా అందిస్తున్న విద్య, ఆరోగ్య భద్రత అంశాలను మెరుగుపరుచుకునే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు కింద కూర్చోవాలంటే.. ఇబ్బందిపడుతున్నారని తాము గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఈసమస్యలను తొలగించేందుకు.. త్వరలోనే అంగన్వాడీకేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామని ప్రకటించారు. అలానే ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లు వాడుతున్న మొబైల్ ఫోన్ల స్థానంలో అధునాతనమైన వాటిని అందజేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

అలానే బడిగంట తరహాలోనే.. అంగన్వాడీ కేంద్రాల్లో కూడా బెల్స్ విధానం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. గంట మోగించడం ద్వారా చిన్నారుల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ, ఉత్సాహం, పెరుగుతాయని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మీద పని ఒత్తిడి తగ్గించేందుకు త్వరలోనే 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రైవేటే ప్లే స్కూల్స్‌కి దీటుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు.

అలానే అంగన్వాడీల్లో చిన్నారుల చదువు, ఆటవిడుపు, సౌకర్యం కోసం మొత్తం 57 రకాల వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. అంగన్వాడీల్లో అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే వారిని బ్లాక్ లిస్టులో పెడుతున్నామని హెచ్చరించారు. అలానే అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అయ్యే కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఇక తెలంగాణ ప్రభుత్వం చిన్నారులు, మహిళలు, బాలికలు, యువతుల ఆరోగ్యం, వికాసం కోసం అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తుంది. కొన్ని రోజుల క్రితమే రక్తహీనత సమస్య పరిష్కారం కోసం ఇందిరమ్మ అమృతం పథకంలో భాగంగా 1418 ఏళ్ల యువతులకు అంగన్వాడీల ద్వారా నెలకు 30 చిక్కీలను ఇవ్వాలని నిర్ణయించింది. ముందుగా పైలెట్ ప్రాజెక్ట్ కింద కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దీన్ని అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రం అంతా విస్తరిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

# కేటాయింపుల మేరకు రాష్ట్రానికి రాని యూరియా

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు వచ్చింది 2.19 ఎల్ఎంటీ మాత్రమే. మే, జూన్ నెలల్లో 3.70 ఎల్ఎంటీ రావాలి. కానీ, 1.14 ఎల్ఎంటీ కోత పడుతోందని అధికారులు తెలిపారు.

**మంత్రి లేఖ రాసినా స్పందన కరువు**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదేశంతో రాష్ట్రంలో యూరియా కొరతపై గత నెల 19న వ్యవసాయశాఖ అదనపు సంచాలకుడు విజయ్‌కుమార్ ఢిల్లీకి వెళ్లి ఉన్నతాధికారులతో చర్చించారు. జూన్‌లో కంపెనీలవారీ కేటాయింపులు జరిగే సమయంలో మే 26న మరోసారి ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపారు.

గత రెండు నెలల కేటాయింపులలో ఎక్కువభాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే యూరియా ఉండటం, అది సరైన సమయానికి రాకపోవడంతో సమస్య తలెత్తుతోంది. దీంతో జూన్ కోటాలో అయినా స్వదేశీ యూరియా సరఫరా చేయాలని మంత్రి తుమ్మల లేఖల ద్వారా కేంద్రాన్ని కోరారు. కేంద్రం జూన్‌లో కేటాయించిన 1.70 ఎల్ఎంటీలో 67 శాతం ఇంపోర్టెడ్ యూరియానే కేటాయించింది.

గత రెండు నెలల కేటాయింపులలో తక్కువగా సరఫరా చేసిన 1.14 ఎల్ఎంటీపై కూడా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో రెండుమూడు రోజుల్లో వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను ఢిల్లీకి పంపిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ముందుగానే రావటంతో జూన్ వరకు కేటాయించిన మొత్తాన్ని నిర్ణీత సమయంలో సరఫరా చేయాలని కేంద్రానికి తుమ్మల మూడోసారి లేఖ రాశారు.

**ఆర్ఎఫ్‌సీఎల్‌లో నిలిచిన ఉత్పత్తి**

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో వార్షిక మరమ్మతుల కారణంగా మే 6 నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. హీట్ ట్రాన్స్‌ఫర్ రిఫార్మర్, అమ్మోనియా పైప్‌లైన్లు, ఇతర యంత్రాల నిర్వహణ కోసం ఈ రిపేర్లు చేపట్టారు. జూన్ రెండో వారంలో ఉత్పత్తి పున:ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గత ఏడాది ఆర్ఎఫ్‌సీఎల్‌లో 11.94 ఎల్ఎంటీ యూరియా ఉత్పత్తి అయితే, రాష్ట్రానికి 4.68 ఎల్ఎంటీ సరఫరా చేసింది. మిగతాది నేషనల్ పూల్‌లో భాగంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసింది. ఈసారి ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాను ఎక్కువగా తమకే ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇంకా స్పందన రాలేదు.

## ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ రైతుల ఆందోళన

రాజోలి (తెలంగాణ ముచ్చట్లు)



రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు చేస్తున్న ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. కొంతకాలంగా 12 గ్రామాల ప్రజలు పరిశ్రమను వ్యతిరేకిస్తుండగా మంగళవారం గాయత్రి కంపెనీ వారు పరిశ్రమ ఏర్పాటుకు కూలీలను తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన ఆయా గ్రామాల రైతులు బుధవారం పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి చేరుకోవడంతో భారీగా పోలీసులు మోహరించారు. అయినప్పటికీ రైతులు, మహిళలు, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి వెళ్లి వారు వేసుకున్న టెంట్లను పీకేసి సామగ్రిని ధ్వంసం చేశారు. అలాగే అక్కడున్న కూలీలను రాళ్లతో తరిమి కొట్టారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు ?

(మొదటి పేజీ తరువాయి)



"కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదు. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌజ్ లు, 15 రిజర్వాయర్లు, 200 కీమీ మేర టన్నెల్ ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చు. కాళేశ్వరంలో వాడిన స్టీల్ తో 100 ఐఫిల్ టవర్లు కట్టవచ్చు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్ తో 50 బుర్జు ఖలీఫాలు కట్టవచ్చు. అంత పెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం... ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుంది. 40 టీఎంసీలతో హైదరాబాద్ కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరం. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరం. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి ఎత్తిపోసే ప్రాజెక్టు. కేసీఆర్ గారిది గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం'' అని వ్యాఖ్యానించారు. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేశారని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణా రెడ్డి కంపెనీకి ఇచ్చారని గుర్తు చేశారు. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మత్తులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌజ్ పనులు చేసిన మెఘా కృష్ణా రెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని ధ్వజమెత్తారు. 90 శాతం పంప్ హౌజ్ ల పనులు చేసిన కాంట్రాక్టర్ ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని అడిగారు. గోదావరి పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జలదోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదని మండిపడ్డారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమని అన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలని తెలిపారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని పునరుద్ఘాటించారు. కాగా, "ఎస్సారెస్పీ నిర్మించడానికి కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాల కాలం పట్టింది. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ కు ఎన్టీఆర్ మరమ్మత్తులు చేయించారు. కాంగ్రెస్ కట్టిన మిడ్ మానేరు ప్రాజెక్టును కొట్టుకుపోతే కెసిఆర్ బాగు చేయించారు. కాంగ్రెస్ నిర్మించిన పులిచింతల గేట్లు కొట్టుకుపోయినయ్. కాంగ్రెస్ చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు పైపులు పలిగిపోయాయి. ఎస్ఎల్బీసీ పనులు మొదలుపెడితే ప్రపంచం ముందు పరువు పోయేలా తనెల్ కూలిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి తన ముఖం ని అద్దంలో చూసుకోవాలి. ఎస్ ఎల్ బి సి టనల్ కూలిపోతే ఎన్డీఎస్ఏ ఏం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు ? కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కయ్యాయని స్పష్టమైంది'' అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం లేకపోతే 35 శాతం తెలంగాణ భూభాగం ఎడారిగా మారే ప్రమాదం ఉందని కాబట్టి తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మనమత్తులు చేపట్టి పొలాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టులో ఇప్పటికే 99% పనులు పూర్తయ్యాయని, మిగతా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని, కాబట్టి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని బిజెపిని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కాలేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించాలని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందే దాదాపు 80000 కోట్ల వ్యయంతో అని, మరి లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగినట్లు ? అని అడిగారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మరిపెల్లి మాధవి, విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, జాగృతి నాయకులు అప్పాల నరేందర్ యాదవ్, జాగృతి ఇటలి అధ్యక్షుడు తానింకి కిషోర్ యాదవ్, పబ్బోజు విజేందర్, ఈగ సంతోష్, అర్చన సేనాపతి, మాడ హరీశ్ రెడ్డి, లలిత యాదవ్, పరకాల మనోజ్ గౌడ్, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్, కోఆర్డినేటర్ ఆలకుంట హరి, యూపీఎఫ్ కో కన్వీనర్లు ఆర్ వి మహేందర్, కోల శ్రీనివాస్, నరహరి, విజయేంద్ర సాగర్, ఏల్చల దత్తాత్రేయ, గొరిగే నరసింహ, టి నరేష్‌కుమార్, డి కుమార స్వామి, కే ప్రవీణ్, రాచమల్ల బాలకృష్ణ, మురళి కృష్ణ, సల్వా చారిలు పాల్గొన్నారు.





# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హోదాలో పనిచేసిన యం. మెహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలోపనిచేసి పదవీ విరమణ పొందారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు.

పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పని చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు వంట సిబ్బంది ప్రేమతో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం రఘునాధపాలెం మండలం కోయచెలక క్రాస్ రోడ్ వద్ద ఉన్న గురుకులం (శారద కాలేజ్) లో ఖమ్మం జిల్లాలోని సాంఘీక సంక్షేమ శాఖ, విద్యాశాఖ పరిధిలో నడిచే నివాస విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నివాస పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మేలైన పోషకాహారం అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లలకు ప్రేమతో అమ్మలాంటి రుచితో భోజనం వడ్డించాలని అన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడ్డుతారని వివరించారు. మన సొంతబిడ్డల వలే ప్రభుత్వం విద్య సంస్థలో చదువుకునే పిల్లలకు ఎక్కడ రాజీపడకుండా మీ తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. వంట సిబ్బందికి శుభ్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, సమయ పాలన, భోజన నిర్వహణ వ్యవస్థలు, ఆధునిక వంట పద్ధతులు, వంటగదిలో సామగ్రి వినియోగం, ప్రభుత్వ అమలుచేసే మెనూ ప్రణాళిక ఆహార నాణ్యతపై నియంత్రణ లాంటి పద్దతులు పాటిస్తూ వంట సిబ్బంది తాము అందించే భోజన సేవల నాణ్యతను మరింత మెరుగుపరచగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఫుడ్ ఇన్స్పకన్ వాహనం ను కలెక్టర్ పరిశీలించి యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి...

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

బుధవారం మంత్రివర్యులు కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు.

చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ల చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడ వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు చేశామని అన్నారు.

చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.

పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. పాత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపయోగ పడే చెక్క ఉంటే పక్కకు పెట్టి ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి..

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈపాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు. స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచి వుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**





ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

డిశ్చార్జి కమిటీ (డీసీ) వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

గురువారం-05- జూన్ 2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# ఇందిరమ్మ ఇండ్లు... నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ

- పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు రూ. 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారేడు గ్రామానికి మొత్తం రూ. 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు రూ. 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు సరసమైన ధరలకు స్టీల్ సిమెంట్ సరఫరా చేయాలని

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.**

శంకరంపేట మండల కేంద్రంలో ప్రైవేట్ స్టీల్ సిమెంట్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం మార్కెట్లో సిమెంట్ స్టీల్ ధరలు, నాణ్యత, వ్యాపార లావాదేవీలు మార్కెటింగ్ సంబంధిత విషయాలను షాప్ యజమాని నీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. వినియోగదారులను స్టీల్ సిమెంట్ మోసం చేసే విధంగా అధిక ధరలకు విక్రయాల జరపవద్దని సిమెంట్ షాపు యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్ షాప్ యజమాని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నాకో ప్లేస్ ఇవ్వండి... నేనూ ఆడతా...!

- కూసుమంచి మండలం నర్సింహులగూడెంలో పొంగులేటి ఆటవిడుపు
- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి
- ఆట అనంతరం కాసేపు ఆటగాళ్లతో మాటముచ్చట..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఏరా పిల్లలు.... వాలీబాల్ ఆడుతున్నట్టునారు.... నాకో ప్లేస్ ఇవ్వండి.... నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గమధ్యలోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని... విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

# పాత అలవాట్లకు స్వస్తి చెప్పి .. పనిచేయాలని అధికారులకు సూచన

- అందరికీ అండగా ఉంటా..
- 100 రోజుల అవగాహన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.వార్డు అధికారులుగా,మెప్మా ఆర్పీలుగా,జవాన్లుగా,మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారు.గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ,సమస్యలను పరిష్కరిస్తూ,ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి,డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు.పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా సరిహద్దుల్లో పకడ్బందీగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు.
- జిల్లా ఇంచార్జి ఎస్పి రాజేష్ చంద్ర.

**మెదక్ బ్యూరో జున్ 04: తెలంగాణ ముచ్చట్లు.**



జిల్లాలో పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ.

పశువుల రవాణా విషయంలో నెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని

మెదక్ జిల్లా ఇంచార్జి ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ మెదక్ జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చెక్ పోస్టులో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

పశువులను రవాణాచేసి ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను కుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించాడు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పాడు.

ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద అక్రమ రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు.

అదేవిధంగా సోషల్ మీడియాలో ద్విషపూరిత, రెచ్చగొట్టే అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా జిల్లాలో అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్ నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.



# ఘనంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుట్టిన రోజు వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు, మరియు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు, అభిమానులు హాజరై ఎస్పీ రావుల గిరిధర్ తో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరికొందరు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించి స్వీట్స్ పంచారు.ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు వారు మాట్లాడుతూ.. రావుల గిరిధర్ ఐపీఎస్ గారు జిల్లాకు ఎస్పీ గా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. అసాంఘిక కార్య కలాపాల నేపథ్యం గల వారిని ,రౌడీ షీటర్లను మత్తు పదార్థాలకు బానిసలైన వారిని పిలిచి వారికి చక్కటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.అంతేగాక విద్యార్థులు వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలతో మహిళా సంస్థలతో సమావేశాలు నిర్వహించి సంస్కారవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో వారికి వివరించారనీ గుర్తు చేసుకున్నారు. అలాగే పండుగలు ఉత్సవాల సందర్భంగా ఆయా మతాలవారిని ఆహ్వానించి శాంతియుత వాతావరణానికి తీసుకున్న జాగ్రత్తలను గూర్చి వివరించారు.చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వరరావు,డిసిఆర్బి డిఎస్పి ,ఉమామహేశ్వరరావు వనపర్తి సిఐ,కృష్ణయ్య,కొత్తకోట సీఐ,రాంబాబు, ఆత్మకూరు సీఐ,శివకుమార్, సిసిఎస్ సీఐ,రవిపాల్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి,స్వర్ణకార, యాదవ సంఘాల వారితోపాటు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

వడ్డేపల్లి పీజీఆర్ గార్డెన్స్‌లో సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నకరగంటి మోహన్ తమ్ముడు శ్రీనివాస్ గౌడ్ కుమారుడు అభినవ్ గౌడ్, పూజితల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మాజీ ఎంపీటీసీ రఫీ, పోలేపల్లి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఎంపీ.మల్లురవి రాజకీయంలో మచ్చలేని నాయకుడు

- మల్లు రవి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్.మల్లురవి పై సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్.మహేష్ తీవ్రంగా ఖండించారు.బుధవారం రోజు పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర రాజకీయాల్లో డాక్టర్.మల్లురవి మచ్చలేని నాయకుడని,ఆయనపై ఆరోపణలు సరికాదని,ఆయన వ్యక్తిత్వం గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఆరోపణలు చేయాలని ఒకరిపై ఆరోపణలు చేసేటప్పుడు,తగిన ఆధారాలు కలిగి ఉండాలని, ఆకాశం పై దుమ్ము వేస్తే అది వేసిన వాడి నెత్తి మీదనే పడుతుందని ఎద్దేవా చేశారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే తో అభివృద్ధి పనుల గురించి చర్చించడం తప్ప ఎలాంటి రాజకీయాలు గురించి చర్చించలేదని మల్లు రవి చెప్పడం జరిగిందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, నాగభూషణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా జరిగింది

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా చేపట్టినట్టు ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్లలోని కేబీఆర్ గార్డెన్స్, రఘునాథపల్లి మండలం నమిలిగొండలోని వెంకటేశ్వర గార్డెన్స్ లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్ల వ్యయంతో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని, ఇందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రూ.175 కోట్లతో 3,500 ఇళ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం అందించనున్నట్టు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని, పూర్తి బాధ్యత స్థానిక కాంగ్రెస్ నాయకులకు అప్పగించానని స్పష్టం చేశారు. ఎంపిక ప్రక్రియలో అధికారులు గ్రామస్తుల సమక్షంలో ఒకటికి రెండుసార్లు సర్వే చేసి, అర్హులైన వారినే ఎంపిక చేశారని వివరించారు. మొత్తం 18,000 దరఖాస్తులలో 9,000 మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. మొదటి విడతలో రాని వారికి రెండవ విడతలో అవకాశం కలుగుతుందని అన్నారు.

కొంతమంది కావాలని దీనిపై రాజకీయం చేయాలని చూస్తున్నారని పేర్కొంటూ, ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయడం తన బాధ్యత అని తెలిపారు. ఎవరో చెప్పిన మాటలు విని మధ్యలో ఆగిపోవద్దని, ఎవ్వరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

పార్టీలో కొత్తపాత అనే తేడా లేదని, ప్రజల మద్దతు పొందే వారు, పని చేసే వారే నాయకులు అవుతారని స్పష్టం చేశారు. గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితబంధు పథకాల విషయంలో జరిగిన అవినీతి ఉదాహరణలను ప్రస్తావిస్తూ, ఇకపై అలాంటి పరిస్థితులు తాను సహించబోనని హెచ్చరించారు.

జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పార్టీలో చురుకైన నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తామని, నాయకులు ప్రజల సమస్యలపై స్పందించాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం, ప్రభుత్వ పథకాలను పేదలకు అందించడం లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో కృత్రిమ మేధస్సు పై అవగాహనా సదస్సు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



కృత్రిమ మేధ ప్రపంచ గతిని మార్చగలదని యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా॥ ఎ. దామోధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥ దామోధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యమ్ఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ మరియు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు.

ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ ఎడ్ల దామోధర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను మరియు సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డా॥ ఎ. దామోధర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా॥ స్ఫూర్తి, అశ్విని, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి

- **బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**
- **పథకం అమలులో అలసత్వం తగదు**
- **డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్ల నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపు రాకపోవడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ. 1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్ధపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సింహారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్‌విఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పెబ్బేరు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

- **పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం 1వ వార్డుకు చెందిన దాదాపు 30మంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మహిళలు బుధవారం కాంగ్రెస్ నాయకులు గంధం ఉత్తంకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మహిళాభివృద్ధికి, నిరుపేదల అభ్యున్నతికి పాటుపడి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై నేడు పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు,నాయకులు గంధం రాజశేఖర్,దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,సురేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్ : పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు

- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు.





రూ. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.

ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు.

## బదిలీపై వెళ్తున్న మేనేజర్ దుర్గాప్రసాద్ కు సన్మానం!

**- సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక సత్తుపల్లి పట్టణం లోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ దుర్గాప్రసాద్ రావు బదిలీపై క్వాలిటీ కొత్తగూడెం రీజియన్ ( కార్పొరేట్ ) ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, మేనేజర్ దుర్గాప్రసాద రావు సుమారు ఎనిమిది సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇన్చార్జిగా, సేఫ్టీ ఆఫీసర్ గా ప్రస్తుతం ఆపరేషన్ మేనేజర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి, ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. ఉద్యోగులతో కలిసిమెలిసి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇంచార్జి నుండి ఆపరేషన్ మేనేజర్ గా ప్రమోషన్ వచ్చినప్పటికీ ఉద్యోగులతో కలిసి సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషి చేసేవారు అని అన్నారు. జే.వి. ఆర్ ఓసి ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకుంటూ పనుల పట్ల నిబద్ధత, అంకితభావం ఓర్పు , నేర్పు, క్రమశిక్షణ, నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని అన్నారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి, కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐ వి రెడ్డి, సురేష్, కమిటీ నాయకులు రఫీ, కిషన్ రావు, తిరుమల రావు, రమేష్, మున్వర్ ఖాన్, రాము, లక్ష్మణ్, మురళి, కట్ట కృష్ణ, లింగమూర్తి, రాజశేఖర్, శేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసిన ధర్మసాగర్ పోలీసులు

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ పరిసరాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని ధర్మసాగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన జూన్ 6న చోటు చేసుకుంది. పక్కా సమాచారాన్ని ఆధారంగా తీసుకుని పోలీసు బృందం దాడి నిర్వహించగా, వ్యక్తులు జూదంలో పాల్గొనటం గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.19,650 నగదు, పేకాట సాహిత్యం, మూడు మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్ట్ అయినవారు ధర్మసాగర్‌కు చెందిన బొద్దు జయదీర్ (50), వల్లపు శ్రీనివాస్ (25), ముప్పరపు నాగరాజు (30), ముప్పరపు దుర్గరాజు (34), ఒర్సు శ్రీనివాస్ (40), అలాగే వరంగల్ కారేం బడ్‌కు చెందిన తోగరు లక్ష్మణ్ (48)గా గుర్తించారు. ఈ ఘటన నుంచి ముప్పరపు సరంగపాణి, రొండి శ్రీనివాస్, గబ్బేట అనిల్ కుమార్ అనే ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. ఈ దాడిలో ఎస్సై జానీపాషా, నర్సింహారావు, బిక్షపతి, నరేష్, నాగేశ్, వేణు, కుమారస్వామి లాంటి సిబ్బంది పాల్గొన్నారు. విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.








## కార్మిక వర్గానికి ఉరితాళ్లుగా మారనున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాల్సిందే

- ఖమ్మంలో జరుగనున్న ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి
- సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎ.జె.రమేష్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

భారతదేశ కార్మికవర్గ హక్కుల రక్షణకు ప్రయోజనకరంగా ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి ,కేంద్ర ప్రభుత్వం భారత కార్మిక వర్గానికి ఉరి తాళ్ళుగా మార్చిందని,నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికవర్గం సంపూర్ణంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వినాశకర విధానాలను త్రిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె. రమేష్ పిలుపునిచ్చారు. జులై 21,22వ తేదీలలో ఖమ్మంలో జరుగనున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం భద్రాచలం లోని అయినాల రాంబాబు ప్రాంగణం(బండారు చంద్రరావు స్మారక భవనం) లో బాణాల రాంబాబు అధ్యక్షతన జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం)ఖమ్మం రీజియన్ నాలుగవ మహాసభలో ఎ.జె.రమేష్ ప్రారంభోపన్యాసం చేశారు.మహాసభల ప్రారంభ సూచికగా రీజియన్ అధ్యక్షులు బాణాల రాంబాబు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు.మహాసభకు ముందు భద్రాచలం బస్ స్టేషన్ నుండి బండారు చంద్రరావు స్మారక భవన్ వరకు ఆర్టీసి కార్మిక ప్రదర్శన జరిగింది.మహాసభలో రీజియన్ కోశాధికారి పర్వీన సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి మృతులకు నివాళులర్పించారు.మహాసభలో ఎ.జె.రమేష్ ప్రసంగిస్తూ చికాగో నగరంలో జరిగిన పోరాటంలో కార్మికవీరుల ప్రాణ త్యాగాలతో 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నామని,ఇది పాలకులు కార్యవర్గానికి ఇచ్చిన సౌకర్యం కాదని పోరాడి సాధించుకున్నామని గుర్తు చేశారు.పెంచిన పని భారాలు తగ్గించమని ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు,సౌకర్యాలు పెంచమని కార్మిక వర్గం కోరుతూ ఉంటే పాలకులు మాత్రం తమ మిత్రులైన ఆదాని,అంబానీ లకు లాభాలు చేకూర్చే విధానాలు చట్టసభలలో రూపొందిస్తున్నారని,కార్మిక వర్గం పాలకులు అవలంబిస్తున్న విధానాలను వైఖరులను గమనించాలన్నారు.కార్మికులకు,రైతులకు,శ్రామిక జనావళికి అనుకూలమైన విధానాలు సాధించేందు కోసం కార్మిక,కర్షక శ్రమజీవులు అందరూ ఐక్యంగా చేస్తున్న జూలై 9వ తారీఖు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఖమ్మం రీజియన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉద్యమాన్ని ముందుకు తీసుక పోవడం కోసం రీజియన్ లో ఆర్టీసీ కార్మికుల పని పరిస్థితులు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,సమస్యల పరిష్కారం కోసం మహాసభలో మంచి చర్చలు జరగాలని,భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన జరిగి ఖమ్మం రీజియన్ మహాసభ జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు.

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎస్ రావు ప్రసంగిస్తూ,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ లో జరుగుతున్న పరిణామాలు,ఆర్టీసీ పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరులు,రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రభుత్వ యాజమాన్య విధానాలు,ఆర్టీసీలో కార్మికుల పని పరిస్థితులపై మహాసభలో చర్చలు జరుగుతాయని,గత కాలంలో నిర్వహించిన పోరాట కార్యక్రమాలను సమీక్షించుకొని ఆర్టీసీ సంస్థరక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకునే మహాసభలను ఖమ్మం రీజియన్ లోని ఆర్టీసీ కార్మికులందరి సహకారంతో జయప్రదం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎస్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాసభలో పాల్గొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మిక వర్గం ఐక్యంగా ఉన్న సందర్భాలలో అనేక విజయాలు సాధించామని, అయితే అందుకు భిన్నంగా ఆర్టీసీలో ఏర్పడ్డ రెండు జేఏసీల నాయకులు అంగీకృత కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధపడకుండా కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు.ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అవుతుందని,తమ వేతనాలు,సమస్యలు పరిష్కారం అవుతాయని,పని పరిస్థితులు మెరుగవుతాయని ఆశపడ్డ కార్మికులకు నిరాశే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఐక్య పోరాటమే ఆర్టీసీ కార్మిక వర్గానికి రక్షణ కవచమని ఆర్టీసీ కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలపడం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన ఖమ్మం రీజియన్ కమిటీ మొత్తం ఖమ్మం రీజియన్ లోని కార్మికులందరి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచిస్తూ, నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ ,ఖమ్మం రీజియన్ లో ఆర్టీసీ కార్మికుల పని పరిస్థితులు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,యూనియన్ నిర్వహించిన కార్యక్రమాలు,కార్యకర్తల పనితీరు తదితర వివరాలను తెలియజేశారు. రీజియన్ కోశాధికారి పర్వీన యూనియన్ అకౌంట్స్ ను ప్రవేశపెట్టారు. ఖమ్మం రీజయన్ లోని ఏడు డిపోలకు ప్రాతినిధ్యం వహిస్తూ పాల్గొన్న ప్రతినిధులు కార్యదర్శి నివేదిక,అకౌంట్స్ పై చర్చల్లో పాల్గొని కార్యదర్శి నివేదికను,ఎకౌంట్స్ ను ఆమోదించారు.

ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఖమ్మం రీజియన్ 4వ మహాసభలో మొత్తం 23 మంది కార్యవర్గ సభ్యులతో అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి,ప్రచార కార్యదర్శి తో పాటు పదిమంది ఉపాధ్యక్షులు,9 మంది సహాయ కార్యదర్శిలతో నూతన కమిటి ఏకగ్రీవంగాఎన్నిక జరిగింది.

నూతన రీజియన్ కమిటీ అధ్యక్షులుగా గుండు మాధవరావు,కార్యదర్శిగా పిట్టల సుధాకర్,కోశాధికారి గా పగిళ్లపల్లి నరసింహారావు, ప్రచార కార్యదర్శిగా తోకల బాబు లతో కూడిన కార్యవర్గం ప్రతినిధుల కరతాళ ధ్వనులు,హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన సహాయ కార్యదర్శి కురవటి ప్రతాప్ వందన సమర్పణ తో ముగిసిన ఈ మహాసభలో పూర్వ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎన్.రెడ్డి,పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎంవివిఎస్ నారాయణ,భద్రాచలం డిపో పూర్వ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి పి.వెంకట్రావు ,పూర్వ జిల్లా నాయకులు ముత్తయ్య లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ డిపో నాయకులు వేము జాకబ్,యాసా నాగేశ్వరరావు, తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డి, చింతలచెరువు వెంకటకృష్ణారెడ్డి, ఎస్,రమాదేవి, కేసా కిరణ్ ప్రసాద్,భూక్య బాలకృష్ణ, డిఎన్ తాతోలు దుర్గాచారి,తాటి సుధాకర్, శామ్యూల్,జిల్లేపల్లి ఉపేంద్రాచారి,వి.రమేష్,శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్ ను అందజేసిన కొండపల్లి శేఖర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బుధవారం చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో సొసైటీలో సభ్యత్వం కలిగిన కోమట్లగూడెం గ్రామానికి చెందిన రైతు పల్లపు వెంకయ్య గతంలో అనారోగ్యం కారణంగా మరణించారు.. అట్టి రైతుకు సంబంధించి వచ్చిన రూ.50000:00 (యాభై వేలు) ల జీవితభీమా చెక్ సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి ద్వారా రైతు కి చెందిన కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మార్గాని శ్రీనివాసరావు,కోమట్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, రైతులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు..





## ఖాళీ కడుపుతో తమలపాకులు తింటే..

తమలపాకు.. ఇది ఆకుపచ్చ రంగులో ఎంతో అందంగా మెరుస్తూ కనిపిస్తుంది. ఇలాంటి తమలపాకుని పూజాది శుభ కార్యాలు మొదలుకుని చాలా రకాలుగా వాడతారు. ఆయుర్వేదంలో కూడా తమలపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. తమలపాకులో చాలా ఆరోగ్య ప్రయోజనాలు దాగివున్నాయని చెబుతున్నారు. తాజా తమలపాకులో కాల్షియం, విటమిన్ సి, రైబోఫ్లేవిన్, కెరోటిన్, నియాసిన్, క్లోరోఫిల్, యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయి. తమలపాకుని సరిగ్గా తింటే చాలా ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపున తమలపాకు తింటే జీర్ణవ్యవస్థ బలపడుతుంది. తేపులు, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దగ్గు, జలుబుకి కూడా తమలపాకు మంచి మందులా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. తమలపాకు కషాయం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. తమలపాకులో యాంటీసెప్టిక్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణనిస్తాయి. తిన్న ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. పాన్ తింటే సున్నం బదులు గుల్కంద్, సోంపు, డ్రై ఫ్రూట్స్ వాడితే మంచిది. సున్నం ఆరోగ్యానికి హానికరం. భోజనం చేసిన తరువాత రోజూ కొన్ని తమలపాకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. తమలపాకుల కషాయం తాగడం వల్ల శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావం తగ్గుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరం. నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. చిగుళ్ల నుంచి వచ్చే బ్లీడిరగ్ తగ్గుతుంది. చర్మంపై ఉండే అలర్జీ, దురద వంటి సమస్యలు దూరమౌతాయి. తమలపాకులు తింటే ఆరోగ్యపరమైన సమస్యలు తొలగిపోతాయి. ఓ గిన్నె నీటిలో తమలపాకులు వేసి బాగా మరగబెట్టాలి. ఆ తరువాత ఈ నీటిని రోజూ తాగితే వివిధ రకాల అనారోగ్య సమస్యలు దూరమౌతాయి. వైద్య నిపుణుల ప్రకారం, రోజుకి రెండు, మూడు తమలపాకుల కంటే ఎక్కువ తినకూడదు. అలాగే వడలిన తమలపాకులో బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు పెరుగుతాయి. ఇవి జీర్ణవ్యవస్థ మీద ప్రభావం చూపి, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. అందుకే పాత తమలపాకు తినకూడదు. ఇది శరీరానికి హానికరం అంటున్నారు నిపుణులు.

## వేసవిలో మామిడి తినండి చాలు.. ఆ సమస్యలు కథ కంచికి..

వేసవి వచ్చేసింది.. అంటే మామిడి పండ్లు సీజన్ కూడా వచ్చినట్టే.. వీటిని చాలామంది ఇష్టంగా తింటారు. సమ్మర్?లో ఈ పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తాయని అంటున్నారు నిపుణులు. మరి మామిడి పండ్లు ప్రయోజనాలు ఏంటి.? వీటిని తీసుకొంటే ఎలాంటి సమస్యలు దూరమవుతాయి.? మామిడి పండ్లు చర్మ ఆరోగ్యానికి కూడా ఎంతో దోహదపడతాయి. ఇందులో సుగుణాలు చర్మానికి తేమను అందించి, నిగనిగలాడేలా చేస్తుంది. అలాగే వృద్ధాప్య ఛాయలని దూరం చేసి ముడతలు రాకుండా కాపాడుతుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. సహజంగా పండిన మామిడి పండ్లపై చిన్న గీతలు, స్వల్ప మచ్చలు ఉంటాయి. కానీ అవి ప్రమాదకరమైనవి కావు. కానీ రసాయనాలతో పండిరచిన పండ్లపై అకస్మాత్తుగా మచ్చలు ఏర్పడటం మీరు గమ



నించవచ్చు. ఇవి అసహజంగా కనిపిస్తాయి. సహజంగా పండిన మామిడి పండ్లు వివిధ రంగులలో కనిపిస్తాయి. కొన్ని చోట్ల అవి పసుపు రంగులో ఉంటాయి,. కొన్ని చోట్ల అవి ముదురు నారింజ రంగులో ఉంటాయి. కానీ రసాయనాలతో పండిరచిన పండ్లు పూర్తిగా ఏకరీతి రంగుతో ప్రకాశిస్తాయి. అవి అసహజంగా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కాబట్టి కొనుగోలు చేసేటప్పుడు ఈ వ్యత్యాసాన్ని గుర్తుంచుకోవాలి. మామిడి ఊబకాయం సమస్యకు కూడా దివ్యౌషధంగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ప్రోటీన్, ఫైబర్, ఫోలిక్ యాసిడ్ ఇందుకు ఎంతగానో ఉపయోగపడుతాయి. వేసవిలో వీటిని తీసుకొంటే ఊబకాయం సమస్య దూరం అవుతుంది. సహజంగా పండిన మామిడికాయలు కొంచెం గట్టిగా ఉంటాయి. మీరు దానిని కొద్దిగా నొక్కితే అవి గట్టిగా ఉంటాయి. కానీ రసాయనాలతో పండిరచిన పండ్లు మృదువుగా, అధికంగా మెత్తగా ఉంటాయి. ఇది రసాయనాల వల్ల కలిగే ప్రభావం. మామిడి పండ్లు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని మంచి గుణాలు చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలకు చెక్ పెట్టొచ్చని సూచిస్తున్నారు. అయితే మామిడి పండ్లు మోతాదులో తీసుకొంటే ఈ లాభాల. అతిగా తింటే మాత్రం సమస్యలు తప్పవు.

## మెరిసే అందం కోసం మందార పువ్వు.. .!

సాధారణంగా ప్రతి ఒక్కరి ఇళ్లలో ఉండే మందారంతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మందారం, ఆకులతో పూలను అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. కేశ సంరక్షణతో పాటు చర్మ సౌందర్యంతో పాటు ఆరోగ్యానికి కూడా మందారం మంచి మెడిసిన్‌లా పనిచేస్తుందని చెబుతున్నారు. జుట్టు రాలడానికి మందార పువ్వు మంచి నివారణ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ అది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మందార పువ్వు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో సహాయపడుతుంది. మందారం చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. వృద్ధాప్య ఛాయలను ఇది తొలగిస్తుంది. మీ ముఖం అందంగా, మెరిసేలా చేస్తుంది.మందార మొగ్గలను రుబ్బి వాటి రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీకు ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా ఉంటుంది. ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. మందార ఆకులు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తహీనతను కూడా నివారిస్తుంది. మందార పువ్వులను ఆహారంలో తీసుకోవడం వల్ల కొవ్వును కరిగించి శరీర బరువు తగ్గుతుంది. మందార ఆకులతో చేసిన టీ తాగడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఇది అధిక రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది. మందార పొడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. చర్మంపై ఉండే ముడతలు, గీతలు తగ్గిపోతాయి. అలాగే చర్మం తేమగా ఉంటుంది. మందార పొడిలో మాయిశ్చరైజింగ్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. మందార పొడిని రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల స్కిన్ టోన్ మెరుగుపడుతుంది. హైపర్పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుందని



చెబుతున్నారు. ఎండిన మందార పువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ అందాన్ని మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా మందార పొడిలో ఉండే సహజ ఆమ్లాలు చర్మాన్ని ఎక్స్ఫోలియేట్ చేస్తాయి. చనిపోయిన చర్మ కణాలను తొలగించి స్కిన్ కలర్ ను మెరుగుపర్చడానికి సహాయపడతాయి.

## శరీరం లోపల విటమిన్ల లోపం ఉంటే బయటకు కనిపించే సంకేతాలు..!

ఇలాంటి లోపాలను ముందుగానే గుర్తించి పరిష్కరించడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. సంపూర్ణ ఆహారాలు తినడం, క్రమం తప్పకుండా సూర్యరశ్మిని పొందడం, హైడ్రేటెడ్‌గా ఉండటం, స్థిరమైన నిద్ర షెడ్యూల్‌ను నిర్వహించడంపై దృష్టి పెట్టండి. అవసరమైనప్పుడు, సప్లిమెంట్లు అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్లు పెంచుకునేందుకు సరైన ఆహారం తినాలి. మనిషి బతకడానికి విటమిన్లు చాలా అవసరం. కానీ, నేటి వేగవంతమైన ప్రపంచంలో విటమిన్ లోపాలు సర్వసాధారణంగా మారుతున్నాయి. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లతో పాటు అనేక కారణాల వల్ల ఇప్పుడు చాలా మంది విటమిన్ల లోపంతో ఇబ్బందిపడుతున్నారు. అధిక ఒత్తిడి, ప్రాసెస్ చేసిన ఆహారం, పరిమిత సూర్యరశ్మి, తగినంత నిద్రలేకపోవడం వల్ల చాలా మందిలో విటమిన్ల లోపానికి దారితీస్తుంది. అయితే, మీకు కూడా విటమిన్ల లోపం ఉంటే శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ ఎప్పుడూ అలసటగా ఉంటుంది. మీరు మంచి రాత్రి నిద్ర తర్వాత కూడా అలసిపోయినట్లయితే, మీకు బికాంప్లెక్స్ విటమిన్లు లేకపోవడం ఉండవచ్చు. వీటిలో దీ1, దీ2, దీ3, దీ5, దీ6 మరియు దీ12 ఉన్నాయి. ప్రతి ఒక్కటి శక్తి ఉత్పత్తికి అవసరం. అవి లేకుండా మీ శరీరం సెల్యులార్ శక్తిని ఉత్పత్తి చేయడానికి కష్టపడుతుంది. రోజంతా మిమ్మల్ని అలసటకు గురి చేస్తుంది. విటమిన్ బీ12 లోపంతో ఒక్కోసారి నరాలు దెబ్బతినొచ్చు. దీని వల్ల మానసిక ఒత్తిడి పెరగొచ్చు. బలహీనమైన రోగనిరోధక శక్తి, తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా విటమిన్ల లోపానికి కారణం. తరచుగా జలుబు చేయడం, పదే పదే ఇన్ఫెక్షన్లు రావడం వల్ల విటమిన్ సి, డి స్థాయిలు తక్కువగా ఉన్నాయని సంకేతం. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది, విటమిన్ డి రోగనిరోధక ప్రతిస్పందనలను సక్రియం చేయడానికి సహాయపడుతుంది. నిశ్చల జీవనశైలి, తక్కువ సూర్యరశ్మి ఈ లోపాలను మరింత తీవ్రం చేస్తుంది. విటమిన్? సీ లోపం ఉంటే శరీరం బలహీనంగా అనిపిస్తుంది. చిగుళ్లల్లో రక్తస్రావం జరుగుతుంది. వేగంగా కోలుకోలేరు. జుట్టు రాలడం లేదా సన్నబడటం కూడా విటమిన్ల లోపం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అకస్మాత్తుగా జుట్టు రాలడం లేదా సన్నబడటం బయోటిన్ (విటమిన్ దీ7) లేదా ఇతర బి విటమిన్ల లోపాన్ని సూచిస్తుంది. బయోటిన్ జుట్టు బలానికి, పెరుగుదలకు మద్దతు ఇస్తుంది. మీ శరీరంలో బయోటిన్ లేకపోవడం జుట్టు మూలాలను బలహీనపరుస్తుంది. జుట్టు రాలడాన్ని పెంచుతుంది. పెదవులు పగిలిపోవడం, నోటి పూతలు కూడా విటమిన్ల లోపమే అంటున్నారు నిపుణులు. పెదవుల చుట్టూ పగుళ్లు, పదే పదే వచ్చే నోటి పుండ్లు విటమిన్లు దీ2, దీ3, దీ12 లోపాలతో ముడిపడి ఉండవచ్చు. ఈ విటమిన్లు కణజాల మరమ్మత్తు, ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడంలో పాత్ర పోషిస్తాయి. లోపం నెమ్మదిగా నయం కావడానికి, చర్మపు చికాకుకు దారితీస్తుంది. విటమిన్? ఏ లోపంతో కంటి చూపు




మందగిస్తుంది. చర్మం డ్రై అయిపోతుంది. ఎముకల నొప్పి, రాత్రిపూట తిమ్మిర్లు కూడా విటమిన్ల లోపమే అంటున్నారు. వివరించలేని ఎముక నొప్పులు, రాత్రిపూట కండరాల తిమ్మిరి విటమిన్ డి లోపాన్ని సూచిస్తాయి. కాల్షియం శోషణ ఎముక బలానికి ముఖ్యమైన పోషకం. ఇది విటమిన్ డి తక్కువ స్థాయిలో ఉండటం వల్ల ఎముకలు పెళుసుగా మారడం, కీళ్ల నొప్పి, కండరాల బలహీనత ఏర్పడతాయి. విటమిన్? డీ లోపంతో ఎముకలు బలహీన పడిపోతాయి. చిన్న పని చేసినా అలసిపోతుంటారు. మీరు కూడా ఇలాంటి లక్షణాలతో ఇబ్బందిపడుతున్నట్టయితే.. వెంటనే వైద్యుడిని సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోవడం మంచిది.




## జీఎస్టీ జరిమానా కట్టాల్సిందే

తనపై విధించిన రూ.273.50 కోట్ల జీఎస్టీ జరిమానాను సవాలు చేస్తూ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్ట్ తోసిపుచ్చింది. క్రిమి నల్ విచారణ తర్వాతే ఇలాంటి జరిమా నాలు విధించాలన్న పతంజలి వాదనతో న్యాయమూర్తులు శేఖర్ బి. సరాఫ్, విపిన్ చంద్ర దీక్షిత్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఏకీభవించ లేదు. క్రిమినల్ కోర్టు విచారణ అవసరం లేకుండానే సివిల్ వ్యాజ్యం ద్వారా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 కింద పన్ను అధికారులు జరిమానాలు విధించవచ్చునని బెంచ్ తేల్చి చెప్పింది. జీఎస్టీ జరిమానా ప్రొసీడిరగ్స్‌కు సివిల్ స్వభావం ఉన్నదని, కాబట్టి వాటిపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవచ్చునని వివరణ ఇచ్చింది.

పతంజలి ఆయుర్వేదిక్ లిమిటెడ్‌కు హరిద్వార్ (ఉత్తరాఖండ్), సోనీపట్ (హర్యానా), అహ్మదనగర్ (మహారాష్ట్ర)లో తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సంస్థల లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు జరిపారు. వస్తువులను సరఫరా చేయకుండా కేవలం కాగితాలపై పన్ను ఇన్వాయిస్‌లు చూపిందంటూ దర్యాప్తు సందర్భంగా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఘజియాబాద్‌కు చెందిన జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీజీఐ) గత సంవత్సరం ఏప్రిల్ 19న పతంజలి ఆయుర్వేద్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 (1) కింద రూ.273.51 కోట్ల జరిమానాను అందులో ప్రతిపాదించారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి 10న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా పన్ను డిమాండ్లను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ జరిమానా ప్రొసీడిరగ్స్‌ను కొనసాగించాలని ఆదాయపన్ను శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో పతంజలి సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం పతంజలి పిటిషన్‌ను కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

## ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్..

ఐఫోన్ 15 ధర మళ్ళీ భారీగా తగ్గింది. ఈకామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కోట్లాది మంది కస్టమర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. మీరు ఇప్పుడు ఐఫోన్ 15 కొనుగోలు చేస్తే, మీరు వేల రూపాయలు ఆదా చేయగలుగుతారు. ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ల విషయానికి వస్తే ఐఫోన్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి. ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ల కంటే ఐఫోన్‌లు ఖరీదైనవి. నేడు ఎక్కువ మంది ఐఫోన్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు మీరు కూడా ఐఫోన్ కొనాలనుకుంటే మీకో శుభవార్త ఉంది. భారీ తగ్గింపుతో ఐఫోన్‌ను కొనుగోలు చేసే అవకాశం మీకు ఉంది. ఆ క ర్ష ణీ య మై న త గ్గిం పు ధ ర తో మీరు ఐఫోన్ 15ని కొనుగోలు చేయవచ్చు. ఐఫోన్ 15 ధర మళ్ళీ భారీగా తగ్గింది. ఈకామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కోట్లాది మంది కస్టమర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. మీరు ఇప్పుడు ఐఫోన్ 15 కొనుగోలు చేస్తే, మీరు వేల రూపాయలు ఆదా చేయగలుగుతారు. ఐఫోన్ 15 ను ఆపిల్ 2023లో ప్రారంభించింది. దీనిలో మీరు ఫోటోగ్రఫీకి మెరుగైన కెమెరా, అధిక పనితీరు గల చిప్‌సెట్‌ను పొందుతారు. ఐఫోన్ 15 256 GB స్టోరేజ్ మోడల్ ప్రస్తుతం అమెజాన్‌లో రూ.79,900 కు జాబితా చేయబడిరది. అమెజాన్ తన కస్టమర్లకు ఈ స్మార్ట్‌ఫోన్‌పై 13 శాతం తగ్గింపును అందిస్తోంది. ఈ ఫ్లాట్ డిస్కౌంట్ ఆఫర్ తర్వాత మీరు దీన్ని కేవలం రూ.69,200కు కొనుగోలు చేయవచ్చు. ఈ ఆఫర్‌తో మీరు రూ.10,000 కంటే ఎక్కువ ఆదా చేసుకోవచ్చు. మీరు బ్యాంక్ ఆఫర్‌లను సద్వినియోగం చేసుకుంటే, మీరు దీన్ని ఇంకా తక్కువ ధరకు కొనుగోలు చేయగలుగుతారు. ఐఫోన్ 15 కొనుగోలుపై అమెజాన్ గొప్ప ఎ క్స్ఛేం జ్ ఆ ఫ ర్ ను కూడా అం ది స్తోం ది . మీ దగ్గర పాత స్మా ర్ ట్ ఫో న్ ఉంటే, మీరు దానిని రూ.62,700 వరకు మార్పిడి చేసుకోవచ్చు. అయితే, మీరు పొందే ఎక్స్ఛేంజ్ విలువ మీ పాత ఫోన్ పని చేసే స్థితిపై ఆధారపడి ఉంటుందని మీరు గుర్తుంచుకోవాలి. ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మీరు దానిని రూ.25,000 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు.



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణలు..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిరదనే వార్తలు గుప్పమంటున్నా.. వేళ ఓ బిల్లు విషయమై ట్రంప్‌పై మస్క్ విమర్శలు గుప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇద్దరు మిత్రులు కూడా బద్ధ శత్రువులుగా మారిపోతున్నారు. అధ్యక్షుడు ట్రంప్‌పై ఎలాన్ మస్క్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ది ఒన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారుతుందన్న మస్క్.. అమెరికా దివాళా తీయడం ఖాయడం పేర్కొన్నారు. 'ట్రంప్ బిగ్, బ్యూటిఫుల్ బిల్'పై మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం తొలిసారి కాదు. గతంలో ఇదే బిల్లును విమర్శించారు మస్క్. ఈ బిల్లు ఇప్పటికే భారీగా ఉన్న లోటు బడ్జెట్ 2.5 ట్రిలియన్‌కు పెంచుతుందని.. అమెరికన్ కాంగ్రెస్ దేశాన్ని దివాళా తీసే దిశాగా ప్రయత్నాలు తీసుకుంటుందని ఎలాన్ మస్క్ ఆరోపించారు. అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న వరుస నిర్ణయాలను విభేదించిన ఎలాన్ మస్క్‌కు డోజ్ నుంచి బయటకు వచ్చారు. అయితే, ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్ని విభేదించడమే కాకుండా అధ్యక్షుడిపైనా విమర్శలు గుప్పించారు ఎలాన్ మస్క్. అయితే, వైట్ హౌస్ మాత్రం దీనిపై పెద్దగా స్పందించలేదు. ఈ బిల్లుపై మస్క్ నిర్ణయం



ఏంటో ట్రంప్‌కు తెలిసినా అధ్యక్షుడి అభిప్రాయాన్ని మార్చలేదన్నారు వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలైన్ లెవిట్. ఇది ఒక బిగ్ బ్యూటిఫుల్ బిల్ ఆయన దానిని కాపాడుతున్నారని చెప్పారు. ఈ బిల్లు పేరు వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్. ఇది ట్రంప్ 2017 పన్ను కోతలను మరింత ముందుకు తెస్తుంది. దీనితో పాటు ఇది సైన్యం, సరిహద్దు భద్రతపై ఖర్చును పెంచుతుంది. ప్రతిగా ఆరోగ్య సేవలు, ఆహార మద్దతు, పేదలకు అందించే ఇతర పథకాలను తగ్గిస్తున్నారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం, ఈ బిల్లు రాబోయే 10 సంవత్సరాలలో అమెరికా అప్పును దాదాపు వి3.8 ట్రిలియన్లు పెంచుతుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఆర్‌సీబీ విజయోత్సవంలో విషాదం

# 11 మంది మృతి



**బెంగళూరు**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమంలో పెను విషాదం చోటు చేసుకుంది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందారు. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు భారీగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్ 2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, దాదాపు 50 మంది గాయపడ్డారు. మృతుల్లో పలువురు మహిళలు సైతం ఉన్నారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

**ప్రముఖుల దిగ్భ్రాంతి**

తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక ఘటనలో ఘటనలో మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..

ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవేరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.



# తొలుత బెంచ్‌కే పరిమితం..

## లక్కీ ఛాన్స్‌తో మ్యాచ్ విన్నర్లుగా మారిన ముగ్గురు

ఐపీఎల్ 2025లో ముగ్గురు ఆటగాళ్ళు తమ ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒకప్పుడు బెంచ్ మీద తమ వంతు ఛాన్స్ కోసం వేచి ఉండే ఆటగాళ్ళు తమ జట్టుకు మ్యాచ్ విన్నర్లుగా నిరూపించుకున్నారు. ఈ లిస్ట్‌లో ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఇప్పుడు ముగింపు దశకు చేరుకుంది. ఐపీఎల్ 2025 ఫైనల్ శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ కింగ్స్, రజత్ పాటిదార్ నాయకత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగుతుంది. అదే సమయంలో, ఈ సీజన్ ఐపీఎల్‌లో అంతర్జాతీయ ఆటగాళ్ల నుంచి అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ల వరకు అందరూ తమ ప్రదర్శనతో ప్రపంచంలో సంచలనం సృష్టించారు. అదే సమయంలో ఐపీఎల్ 2025లో ముగ్గురు ఆటగాళ్ళు తమ ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒకప్పుడు బెంచ్ మీద తమ వంతు ఛాన్స్ కోసం వేచి ఉండే ఆటగాళ్ళు తమ జట్టుకు మ్యాచ్ విన్నర్లుగా నిరూపించుకున్నారు. ఈ లిస్ట్‌లో ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. వారు ఎవరో ఇప్పుడు చూద్దాం..

**దిగ్వేష్ రతి:** రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ ప్రయాణం ఐపీఎల్ 2025లో ఒడిదుడుకులతో నిండి ఉంది. ఐపీఎల్ ప్రారంభంలో టైటిల్‌కు బలమైన పోటీదారుగా పేరుగాంచిన లక్నో జట్టు ప్లేఆఫ్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. అయితే, లక్నో పేలవమైన ప్రదర్శనకు అతిపెద్ద కారణం ఆటగాళ్ల గాయాలు. కానీ ఈ సీజన్‌లో జట్టు తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్న ఆటగాడు వెలుగులోకి వచ్చాడు. ఈ ఆటగాడు మరెవరో కాదు దిగ్వేష్ రతి. ఈ సీజన్‌లో లక్నో తరపున 13 ఇన్నింగ్స్‌లలో 14 వికెట్లు పడగొట్టిన ఈ కుడిచేతి వాటం లెగ్ స్పిన్నర్ తన ఎకానమీ రేటు 8.25 మాత్రమే. ఈ సీజన్‌లో లక్నో తరపున దిగ్వేష్ రతి అతిపెద్ద ఆవిష్కరణగా నిలిచాడు. అతను తన అద్భుతమైన బౌలింగ్‌తో ప్రజలను ఆకట్టుకోవడమే కాకుండా, తన నోట్‌బుక్ వేడుక ద్వారా సీజన్ అంతటా ముఖ్యాంశాలలో నిలిచాడు.

**ప్రియాంష్ ఆర్య:** పంజాబ్ కింగ్స్ తరపున ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా నిలిచిన ప్రియాంష్ ఆర్య ఐపీఎల్ 2025లో తన జట్టు తరపున చాలా బాగా రాణించాడు. ఈ సీజన్‌లో, అతను ఇప్పటివరకు 16 ఇన్నింగ్స్‌లలో 183.33 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 451 పరుగులు చేశాడు. ఈ కాలంలో, ఆర్య ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు సాధించాడు. విశేషమేమిటంటే, 2023 ఐపీఎల్ వేలంలో, ఈ ఆటగాడు 30 లక్షల బేస్ ధరకు అమ్ముడుపోలేదు. ఈ క్రమంలో నిరంతరం సాధన చేస్తూనే ఉన్నాడు. దాని ఫలితం 2025 సంవత్సరంలో పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 3.80 కోట్లకు కొనుగోలు చేసినప్పుడు అతనికి లభించింది. ప్రియాంష్ ఆర్య బ్యాటింగ్ నైపుణ్యాలను చూసిన తర్వాత, అనుభవజ్ఞులు అతన్ని భవిష్యత్తులో భారత జట్టులో స్టార్ ఆటగాడిగా పరిగణిస్తున్నారు.

**వైభవ్ సూర్యవంశీ:** బీహార్‌కు చెందిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ ఐపీఎల్ (Iూా 2025)లో రాజస్థాన్ రాయల్స్ తరపున చిరస్మరణీయమైన అరంగేట్రం చేశాడు. 14 సంవత్సరాల వయస్సులో Iూాలోకి అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ, శార్దూల్ ఠాకూర్ వేసిన బంతిని మొదటి బంతిలోనే గ్యాలరీలో పడేశాడు. ఇది చూసి రాజస్థాన్ శిబిరం మాత్రమే కాకుండా ప్రత్యర్థి జట్టు కూడా ఆశ్చర్యపోయింది. ఆ తరువాత, గుజరాత్ టైటాన్స్ పై కేవలం 35 బంతుల్లోనే వైభవ్ సెంచరీ సాధించాడు. 14 ఏళ్ల ఈ ఆటగాడు ఐపీఎల్ లో ఒక భారతీయుడు సాధించిన వేగవంతమైన సెంచరీని బద్దలు కొట్టాడు. అంతకుముందు 15 ఏళ్ల యూసుఫ్ పఠాన్ ఈ రికార్డును నెలకొల్పాడు. ఆ తర్వాత ఈ బుడ్డోడికి అన్ని వైపుల నుంచి ప్రశంసలు రావడం ప్రారంభించాడు. ప్రత్యేకత ఏమిటంటే, వైభవ్ ను భారతదేశ తదుపరి సూపర్ స్టార్ గా పరిగణిస్తున్నారు. అతను త్వరలో భారత సీనియర్ జట్టులో ఆడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.




# 'హిట్' దర్శకుడికి తత్వం బోధపడిరది

హిట్ 3 ది థర్డ్ కేస్ మొదటి వీకెండ్ ఎంత రఫ్ఫాడిరచినప్పటికీ తర్వాత అమాంతం డ్రాప్ అయిపోవడం దాచలేని ఓపెన్ సీక్రెట్. వంద కోట్ల పోస్టర్ వేసుకున్న మాటే కానీ నిజంగా ఆ స్థాయి ఎక్స్‌ట్రాడినరి టాక్ వచ్చిందా అంటే వెంటనే ఔనని చెప్పలేని పరిస్థితి. ఇటీవలే నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చాక ట్రెండిరగ్ లో అయితే ఉంది కానీ నాని అభిమానులు కోరుకున్న అప్లాజ్ సోషల్ మీడియాలో కనిపించలేదు. పైగా అంతగా ఏముందని మోశారంటూ డైరెక్ట్ ఓటిటిలో చూసిన వాళ్ళు కామెంట్స్ పెట్టారు. కోర్ట్ రేంజ్ లో డిజిటల్ బ్లాక్ బస్టర్ కాకపోవచ్చనే అనుమానాలు లేకపోలేదు. దర్శకుడు శైలేష్ కొలను ఈ ఫీడ్ బ్యాక్ అంతా చూసే ఉంటారు. అందుకే ఈసారి క్రైమ్, వయొలెన్స్ కి దూరంగా ఒక కూల్ ఎంటర్ టైనర్ రాసుకున్నట్టు తెలిసింది. శ్రీకాంత్ కొడుకు రోషన్ మేకతో సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ లో దీన్ని తెరకెక్కించబోతున్నట్టు సమాచారం. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రాజెక్టు లాకైపోయిందని అంటున్నారు. హిట్ సిరీస్ కి కొంత కాలం బ్రేక్ ఇద్దామని నాని ప్రతిపాదించాడట. ఎలాగూ నాలుగో భాగంలో నటించాల్సిన కార్తీ డైరీ ఇంకో రెండు సంవత్సరాలకు పైగానే బిజీగా ఉంది. సర్దార్ 2, ఖైదీ 2, వావా వతియర్ అంటూ మాములు బిజీగా లేడు. సో శైలేష్ పర్ఫెక్ట్ స్క్రిప్ట్ తో మెప్పిస్తేనే ఏసిపి వీరప్పన్ గా నటించేందుకు కార్తీ రెడీ అవుతాడు. చూస్తుంటే శైలేష్ కొలనుకు బాక్సాఫీస్ తత్వం బోధపడినట్టు ఉంది. ఏదైనా టాక్ లేదా రివ్యూలలో నెగటివిటి వస్తే అంత సులభంగా అంగీకరించని ఈ ఎంబిబిఎస్ డైరెక్టర్ కు హిట్ 3 యునానిమస్ గా అందరినీ మెప్పించలేదనే వాస్తవం అర్థమైపోయింది.

## కూలీ హక్కుల కోసం ఇంత డిమాండా

సూపర్ స్టార్ రజినీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ క్రేజీ కాంబోలో తెరకెక్కిన కూలి థియేటర్ హక్కుల కోసం విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది. ఒక్క ఓవర్సీస్ కోసమే 80 కోట్ల పైగా ఆఫర్ వచ్చినట్టు ట్రేడ్ టాక్. ఇది నిజమైతే కొత్త రికార్డు నమోదైనట్టే. ఇంకా లాక్ చేయలేదు కానీ ఇంకేమైనా డీల్స్ వస్తాయేమోనని నిర్మాత ఎదురు చూస్తున్నట్టు చెన్నై రిపోర్ట్. తెలుగు రైట్స్ కోసం మూడు అగ్ర నిర్మాణ సంస్థలు 50 నుంచి 60 కోట్ల దాకా ఆఫర్ చేసినట్టు ఇన్ సైడ్ లీక్. కానీ సన్ పిక్చర్స్ ఇంకో పది ఇరవై ఎక్కువ కోరుకుంటున్నట్టు తెలిసింది. ఇదంతా కేవలం రెండు చిన్న టీజర్లకొచ్చిన స్పందన వల్ల జరుగుతున్న భీభత్సం.పోటీలో జూనియర్ ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ కలిసి నటించిన వార్ 2 లాంటి మరో మల్టీస్టారర్ ఉన్నప్పటికీ కూలి మీద బజ్ అంతకంతా పెరుగుతోంది. రజనితో పాటు నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ ల కాంబినేషన్ అంచనాలను ఎక్కడికో తీసుకెళ్తోంది. ఇతర భాషల్లోనే ఇలా ఉంటే ఇక తమిళం గురించి వేరే చెప్పాలా. తమిళనాడు వెర్షన్ ని ఎంత లేదన్నా రెండు వందల కోట్లకు క్లోజ్ చేయొచ్చని అంటున్నారు. నాన్ థియేటర్, డిజిటల్, డబ్బింగ్, ఓటిటి, ఆడియో ఇతరత్రా హక్కులన్నీ కలుపుకుంటే సన్ పిక్చర్స్ పంట మాములుగా పండేలా లేదు. అనిరుద్ రవిచందర్ సంగీతం హైప్ ని రెట్టింపు కన్నా ఎక్కువ స్థాయిలో పెంచేస్తోంది. ఏపీ తెలంగాణ హక్కులు అన్నపూర్ణ స్టూడియోస్ దక్కించుకున్నట్టు వచ్చిన వార్త ఇంకా ధృవీకరణ కాలేదు. నాగార్జున అడిగారు కానీ ప్రొడక్షన్ కంపెనీ డిమాండ్ చేసిన మొత్తానికి ఈయన కోట్ చేసిన దానికి వ్యత్యాసం ఉండటం వల్లే కొంచెం పెండిరగ్ ఉందని అంటున్నారు.



# నేను చేస్తే పెద్ద హిట్టయ్యేది కాదు



ఒక కథ ఒక కాంపౌండ్‌లో అడుగు పెట్టి.. తర్వాత ఎక్కడెక్కడికో వెళ్లి చివరగా ఒక చోట పట్టాలెక్కుతుంది. ఇలా చేతులు మారిన కథలు అద్భుత ఫలితాన్నీ అందుకుంటాయి. అలాగే చేదు అనుభవాన్నీ మిగులుస్తాయి. అలా చేతులు మారిన కథల్లో 'గీత గోవిందం' కూడా ఒకటి. నారా రోహిత్‌తో 'సోలో' సినిమా తీసి హిట్టు కొట్టిన దర్శకుడు పరశురామ్.. తన తర్వాతి చిత్రాన్ని కూడా అతడితోనే చేయాలనుకున్నాడట. అందుకే 'గీత గోవిందం' కథను ముందు రోహిత్‌కే చెప్పాడట. కానీ తర్వాతేమో విజయ్ దేవరకొండతో ఆ చిత్రం చేశాడు. అది ఏకంగా వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేసింది. తాను ఈ సినిమాను మిస్సవడం గురించి ఓ ఇంటర్వ్యూలో రోహిత్ స్పందించాడు. తాను చేస్తే 'గీత గోవిందం' అంత పెద్ద హిట్టయ్యేది కాదని అతను నిజాయితీగా అంగీకరించడం విశేషం. 'గీత గోవిందం' కథ నచ్చి తన సొంత బేనర్లోనే ఆ సినిమా చేయాలని అనుకున్నట్లు రోహిత్ వెల్లడిరచాడు. కానీ తర్వాత ఆ కథ గీతా ఆర్ట్స్ సంస్థ వద్దకు వెళ్లిందని.. 'అర్జున్ రెడ్డి' సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకున్న విజయ్ దేవరకొండను హీరోగా అనుకున్నారని.. పరశురామ్‌కు అది ఇంకా పెద్ద బ్రేక్ ఇస్తుందన్న ఉద్దేశంతో అక్కడే ఆ సినిమా చేయడానికి తాను ఓకే చెప్పానని రోహిత్ వెల్లడిరచాడు. తాను గనుక ఆ సినిమా చేసి ఉంటే.. మహా అయితే 15 కోట్లు వసూలు చేసేదని.. విజయ్‌తో అయినంత పెద్ద హిట్ అయ్యేది కాదని రోహిత్ అభిప్రాయపడ్డాడు.

# స్టార్ హీరోలను పట్టేసిన కుర్ర డైరెక్టర్



కేవలం ఎనిమిది కోట్ల బడ్జెట్ తో తీసిన సినిమా. స్టార్లు లేరు. మనకు శ్రీకాంత్ ఎలాగో కోలీవుడ్ లో శశి కుమార్ అలాగా. అతనే ప్రధాన పాత్ర. హీరోయిన్ లేదు. భార్యగా సిమ్రాన్ మధ్యవయసు దాటిన తల్లిగా నటించింది. సూర్య రెట్రోకు పోటీగా మే 1 రిలీజయ్యింది. కట్ చేస్తే నాలుగు వారాలకే 90 కోట్ల వసూళ్లకు దగ్గర వెళ్ళిపోయి ట్రేడ్ ని విస్మయపరిచింది. నెల రోజులకే ఓటిటిలో వచ్చి ఇతర బాషల డబ్బింగులతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సింపుల్ కథని అందమైన ఎమోషన్స్ జోడిరచి, సరదాగా నవ్విస్తూ, అక్కడక్కడా ఏడిపిస్తూ దర్శకుడు అబిషన్ జీవింత్ తీర్చిదిద్దిన విధానం దాన్ని బ్లాక్ బస్టర్ గా మార్చింది. ఇంతా చేసి ఇతని వయసు పాతికేళ్లే అంటే ఆశ్చర్యం కలగక మానదు. ప్రస్తుతం ఇతను ఆఫర్లతో తలమునకలవుతున్నాడు. ధనుష్ ఆల్రెడీ ఒక ప్రాజెక్టుకు లాక్ చేసుకోగా సూర్య బ్యానర్ నుంచి మరో అడ్వాన్స్ వచ్చిందని చెన్నై రిపోర్ట్. ఈ ఇద్దరూ ఇతని దర్శకత్వంలో నటించడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం జీవింత్ కథలు రాసే పనిలో ఉన్నాడు. ముందు ధనుష్ ది మొదలు కానుంది. కాకపోతే టైం పట్టేలా ఉంది.. కంటెంట్ ఉంటే చిన్నా పెద్ద తేడా లేకుండా ఎలాంటి సినిమా అయినా ఆదరణ దక్కించుకుంటుందని చెప్పడానికి టూరిస్ట్ ఫ్యామిలీనే మంచి ఉదాహరణ. తెలుగులోనూ ఇలాంటి ప్రయత్నాలు జరగాలి. సోషల్ మీడియా స్పందన చూస్తే లాంగ్వేజ్ తో సంబంధం లేకుండా టూరిస్ట్ ఫ్యామిలీ అందరినీ ఎంతగా ఆకట్టుకుందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ లో తమిళ వెర్షనే నెల రోజులకు పైగా ఆడటం దీని విజయానికి మరో కొలమానం

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in